సమ్మక్క జాతరకు పటిష్ట బందోబస్తు

జాతర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తులశ్రీనివాసరావు

అంతర్గాం, జనవరి 10: గోలివాడ గోదావరి నది తీరంలో జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. బుధవారం జాతర నిర్వహించే ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై చర్చించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మతు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, తాగు నీటి వసతి, స్నానాల ఘాట్, విద్యుత్ లైట్స్ సౌకర్యం, సీసీ, వీడియో కెమెరాల ఏర్పాట్లపై చర్చించారు. ఇక్కడ రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐ సంతోశ్‌కుమార్, ఎంపీడీవో యాదగిరి, సర్పంచ్ రాజేశ్, సమ్మక్క గద్దెల చైర్మన్ హనుమాన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, జనవరి 10: పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సమీపంలోని కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించారని కమిటీ సభ్యులు కోరారు. పెద్దపల్లి పట్టణం సుభాష్ నగర్ చెందిన రైతు నాయకుడు గండు రంగయ్య కట్ట మైసమ్మ విగ్రహానికి రూ.50వేలు, బొడ్డుపల్లి వెంకటేశం ఆలయ నిర్మాణానికి రూ. 10వేలు విరాళం అందజేసినట్లు తెలిపారు. దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ పోతని పురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శ్రీనివాస్ దొడ్డిపల్లి జగదీశ్, గుడి కందుల మల్లయ్య, పావునూరి లక్ష్మణ్, బొడ్డుపల్లి అశోక్, భూషణవేన రాజయ్య గౌడ్, రమేశ్, రాచమల్ల అంజయ్య, రాజు పాల్గొన్నారు.

రైల్వే సామగ్రి చోరీ కేసులో ఆరుగురి అరెస్టు

నిందితుల అరెస్ట్ చూపుతున్న ఆర్‌పీఎఫ్ సీఐ సురేశ్‌గౌడ్

జ్యోతినగర్(రామగుండం), జనవరి 10: విధుల్లో ఉన్న రైల్వే ఉద్యోగిని బెదిరించి సామగ్రి చోరీ చేసిన కేసులో మంచిర్యాల జిల్లాకు చెందిన ఆరుగురిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రామగుండంలోని ఆర్‌పీఎఫ్ సీఐ కార్యాలయంలో సీఐ బుర్ర సురేశ్‌గౌడ్ వివరాలను వెల్లడించారు. గత నెల 14న అంతర్గాం మండలం గోలివాడ ఏరియాలోని గోదావరి వంతెనపై రైల్వే ట్రాక్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాక్ మెన్ పవన్‌కుమార్‌ను మంచిర్యాల జిల్లా ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన కడమంచి మహేశ్, కడమంచి శ్రీను, చింతల శేఖర్, వనరాశి మల్లేశ్, ఇగ్గన నగేశ్, వనరాశి ఉప్పలయ్య బెదిరించారు. అంతేకాకుండా రైల్వే ట్రాక్‌కు సంబంధించిన డిష్ ప్లేట్లు, క్లిప్స్, ఇతర ట్రాక్ సామగ్రిని ఎత్తుకెళ్లారు. మళ్లీ బుధవారం రైల్వేట్రాక్ వద్దకు చోరీ కోసం రాగా నిందితులను అరెస్ట్ చేశారు. రూ. 50వేల విలువ గల రైల్వే సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఖాజీపేట రైల్వే కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ఇన్.. ఔట్‌కు ఒక్కటే దారి

బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

- పెద్దపల్లి బస్టాండ్‌లోకి ప్రయాణికుల ఇబ్బందులు
- వేర్వేరుగా దారులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

పెద్దపల్లి, జనవరి7: పెద్దపల్లి బస్టాండ్‌లోకి వచ్చి పోయేందుకు (ఇన్, అవుట్) ఒకటే దారి కావడంతో బస్సుల డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక బస్సు వెళ్తున్నప్పుడు మరో బస్సు ఎదురుగా వస్తే అక్కడే నిలిపివేయాల్సి వస్తున్నది. బస్సులను రివర్స్ తీసేందుకు డ్రైవర్లు అపసోపాలు పడుతున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల కండక్టర్లు రివర్స్ తీసే సమయంలో సహకరిస్తున్నారు. కానీ సూపర్‌లగ్జరీలకు కండక్టర్ లేక పోవడంతో డ్రైవర్లు అష్టకష్టాలు పడుతున్నారు. రాత్రివేళ వెనుక నుంచి వచ్చే బస్సులు కనపడడంలేదని, దీంతో ప్ర మాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు. వెంటనే ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ఇన్, అవుట్‌కు వేర్వేరు దారులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మహాలక్ష్మితో పెరిగిన రద్దీ

పెద్దపల్లి జిల్లా కేంద్రం, అసెంబ్లీ, పార్లమెంట్ స్థానం. రైల్వే, రోడ్డురవాణా కనెక్టివిటీ ఉన్న ప్రాంతం. గోదావరిఖని, మంథని, మంచిర్యాల, కరీంనగర్, ఇతర డిపోలకు చెందిన బస్సుల్లో 250 ట్రిప్పుల ద్వారా సుమా టరు 3000 మంది ప్రయాణికులు వెళ్తున్నారు. కాంగ్రెస్ సర్కారు మహాలక్ష్మి కింద మహిళలకు ఫ్రీ జర్నీ అవకాశం కల్పించడంతో రద్దీ పెరిగింది. దీంతో అవస్థలు పడుతున్నారు. రద్దీకనుగుణంగా కొత్త బస్సులను అందుబాటులోకి తేవాలని, పెద్దపల్లిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కంపుకొడుతున్న పరిసరాలు..

చెత్త చెదారం పేరుకుపోవడం, మురుగు నీటి ప్రవాహంతో మురుగునీరు బస్టాండ్ పరిసరాలు కంపుకొడుతున్నాయి. నెల రోజుల నుంచి సమీపంలోని డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నదని ప్రయాణికులు చెబుతున్నారు. వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

ఎన్నికల ప్రచార వ్యయం ఖరారు

పెద్దపల్లి, జనవరి10: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల నమోదుకు సంబంధించిన వ్యయ రేట్లను ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఆయా అంశాల వారీగా ప్రచార ఖర్చుల రేట్ల ఖరారు అంశంపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సమయంలో తమ ప్రచారం నిమిత్తం చేసే ఖర్చు వివరాలు ఎన్నికల కమిషన్ నియమించిన అకౌంటింగ్ బృందాలు నమోదు చేస్తాయని వివరించారు. ఎన్నికల ప్రచార సమయంలో చేసే వివిధ కార్యక్రమాల్లో వినియోగించే వివిధ పరికరాల రేట్లను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులోని అభ్యంతరాలపై చర్చించి వాటిని సవరించామని, తుది రేట్ల జాబితాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు చేసే వివిధ కార్యక్రమాల ఖర్చు లెక్కింపు ముందుగా అందజేసిన రేట్ల ప్రకారం నమోదు చేస్తామని వివరించారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఆర్ ప్రశాంత్, పోల్సాని సంపత్ రావు, ఏ ముత్యం రావు, ఎన్ గోపాల్ యాదవ్, ప్రవీణ్ కుమార్, ఏ తిరుపతి, ఎన్నికల డీటీ ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎండీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న కోరుకంటి

సింగరేణి సీఎండీని కలిసిన 'కోరుకంటి'

గోదావరిఖని, జనవరి 10: సింగరేణి నూతన సంస్థ సీఎండీ ఎన్.బలరాంను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, రూ.2 కోట్లతో డిజిటల్ లైబ్రరీ కోసం మంజూరు చేసిన నిధులతో వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. జనగామం వంతెన, వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఫైవింక్లయిన్ వరకు రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే వాటర్ ప్లాంట్లను కూడా త్వరగా ప్రారంభించాలన్నారు.

భూసేకరణ పూర్తి చేయాలి

పెద్దపల్లి/గోదావరిఖని, జనవరి10: సింగరేణి పరిధిలో ఉన్న పెండింగ్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. పెండింగ్ భూసేకరణ అంశంపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. సమావేశంలో రామగుండం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, సింగరేణి ఆర్జీ1, 2, 3 జనరల్ మేనేజర్లు సీహెచ్ శ్రీనివాస్, సూర్యనారాయణ, సుధాకర్ రావు, మంథని డివిజన్ పరిపాలన అధికారి తూము రవీందర్, ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, రామగిరి తహసీల్దార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న జీఎం

విద్యార్థినులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దపల్లి కమాన్, జనవరి 10 : సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీలకు ట్రినిటీ విద్యార్థులు పీ అక్షిత, ఈ శ్రీహిత, బీ కీర్తన, పీ గాయత్రి ఎంపిక య్యారు.వీరిని విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బుధవారం అభినందించారు. ఇక్కడ పీఈటీలు ఎండీ. షఫీ, కిషోర్, వెంకటేశ్, భూపతి తదితరులున్నారు.

ఆన్‌లైన్ ఎంట్రీ వేగవంతం చేయాలి

ఓదెల/కాల్వశ్రీరాంపూర్,జనవరి10: ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలపరిషత్ కార్యాలయాల్లో దరఖా స్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను బుధ వారం ఆమె పరిశీలించారు. ఏ ఒక్క దరఖా స్తు తప్పిపోవద్దని, అన్నింటినీ ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలన్నారు.

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఆహ్వానం

రవినందన్‌రావు

శివకృష్ణ



కౌండిన్య

పెద్దపల్లి కమాన్, జనవరి 10 : కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్' 9వ ఎడిషన్‌కు జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు డీఈవో డీ మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 17 నుంచి 20 వరకు ఫరీదాబాద్ (హర్యానా)లో నిర్వహించే విజ్ఞానోత్సవాలకు ముగ్గురికి ఆహ్వాన పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బీ రవినందన్‌రావు, ధర్మారం మోడల్ స్కూల్ జువాలజీ టీచర్ సీ శివకృష్ణ, సెంటనరీకాలనీలోని వాణి ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ డీ కౌండిన్య పాల్గొననున్నట్లు డీఈవో వివరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి మొత్తం ఐదుగురు ఎంపిక కాగా, ఇందులో ముగ్గురు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు.

'సచ్‌దేవ'లో ఘనంగా క్రీడా దినోత్సవం

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

జ్యోతినగర్, జనవరి 10: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో బుధవారం పాఠశాల క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ ఎన్టీపీసీ ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, హెచ్ఆర్ అధికారులు పాండే, శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జ్ఞాన్‌చంద్, హెచ్ఎం జ్యోతి ఉన్నారు.

గురుకులంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

ధర్మారం,జనవరి10: మల్లాపూర్‌లోని బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గిరిజ విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

ముత్తారం, జనవరి 10: ఖమ్మంపల్లి ఉప సర్పంచ్ జన్నే శ్రీకాంత్‌పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో హనుమానాయక్ తెలిపారు. డిసెంబర్ 12న మంథని ఆర్డీవో కార్యాలయంలో మెజార్టీ వార్డు సభ్యులు అవిశ్వాసంపై వినతిపత్రం ఇచ్చారు. కాగా బుధవారం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీకి మంథని ఆర్డీవో హనుమానాయక్ వచ్చి అవిశ్వాసంపై సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 12 మంది వార్డుసభ్యులకు గానూ ఆరుగురు వార్డుసభ్యులు, సర్పంచ్ సముద్రాల రమేశ్ హాజరై ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ ఓటు వేశారు. దీంతో ఉప సర్పంచ్ జన్నే శ్రీకాంత్ పై అవిశ్వాసం నెగ్గినట్టు ఆర్డీవో తెలిపారు.

అనారోగ్యంతో యువకుడు మృతి

ముత్తారం, జనవరి 10: ఖమ్మంపల్లికి చెందిన నిమ్మల గంగస్వామి (22) అనారోగ్యంతో మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం... గంగస్వామి కొన్నిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానలో పది రోజుల నుంచి చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. గ్రామానికి చెందిన రాజక్క– గట్టయ్య దంపతులకు పిల్లలు లేరు. కాగా గట్టయ్య కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఒంటరైన రాజక్క తమ సమీప బంధువైన గంగస్వామిని దత్తత తీసుకున్నది. ఒక్కగానొక్క కొడుకు చనిపోవడంతో తల్లి రాజక్క రోదనలు మిన్నంటాయి.

న్యాయమైన విద్యనందించాలి

సుల్తానాబాద్‌రూరల్, జనవరి10 : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని భూపతిపూర్‌లోని కేజీబీవీ, జూనియర్ కళాశాలను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో కలియ తిరిగారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

పోలు శారద వాణి D/o. పోలు శంకరయ్య (పెళ్లికి ముందు) అను నా పేరును పెళ్లి తరువాత స్వర్గం వాణి W/o. స్వర్గం నరేష్ గ్రా & మం॥ హుజురాబాద్, జి॥ కరీంనగర్, T.S గా మార్చబడినది.

CHANGE OF NAME

★I, GOGURI MADHUSUDAN, R/o. 8-5, Sriramulapally, Kodimial, Jagityal, TS. I have Changed My Name as GOGURI MADHUSUDHAN REDDY, S/o. Goguri Raji Reddy.
NT-319326

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

క్రీడాకారుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

క్రీడాకారుడికి సన్మానం

ఎలిగేడు, జనవరి 10: ఎలిగేడు పంచాయతీ కార్యాలయంలో యువ క్రికెటర్ కాంపెల్లి సాయిప్రశాంత్‌ను స్థానిక యువకులు, గ్రామస్తులు బుధవారం సన్మానించారు. కాంపెల్లి సరోజ–రవి దంపతుల కుమారుడు సాయి ప్రశాంత్ క్రికెటర్‌గా రాణిస్తున్నాడు. గత ఏడాది నవంబర్ 5న వరంగల్‌లో, 19న గోవాలో జరిగిన పోటీలోల ప్రతిభ చూపాడు. నేపాల్‌లో జరిగిన టోర్నీలో జట్టు విజయంలో కీలకపాత్రం పోషించాడు. క్రికెటర్‌గా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, ఉమ్మడి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు గుడుగుల మహేందర్, నాయకులు రంగు శ్రీనివాస్‌గౌడ్, తాటిపెల్లి సతీశ్ బాబు, కాంపెల్లి శ్రీనివాస్(బంగ్లా), మామిడాల రమేశ్, యవకులు పాల్గొన్నారు.

తారుపల్లిలో గుడిసె దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, జనవరి 10: తారుపల్లి లో దోబిల మొగిళి కి చెందిన పూరి గుడిసె బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మొగిళి కుటుంబం తీర్థయాత్రలకు వెళ్లింది. తెల్లవారుజామున ఒక్కసారిగా గుడిసెకు నిప్పంటుకుంది. ఈ ఘటనలో విలువైన సామగ్రితో పాటు, టేకు దుంగలు, రెండు బైక్‌లు మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. గుడిసెలో ఉన్న రెండు బర్రెలు గాయపడ్డాయి. దాదాపు 5లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఆర్ఐ నర్సింగం, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాజనవేన సదయ్య పరిశీలించారు. విషయాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మాదాసి సతీశ్, నాయకులు స్వామి, మోహన్ ఉన్నారు.

సీఎండీకి వినతి

గోదావరిఖని, జనవరి 10న: సింగరేణి ఆర్జీ–1లో సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని సంస్థ సీఎండీని కోరినట్లు ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో సీఎండీని కలిసి వినతిపత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

నేత్రదాత కుటుంబసభ్యులకు అభినందన

కమాన్‌పూర్, జనవరి 10: సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసిన పులిపాక రాజేందర్ సంతాప సభ రొంపికుంటలో జరిగింది. రాజేందర్ కుటుంబ సభ్యులకు మెమెంటో ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడుడ శ్రీనివాస్, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, కార్యదర్శి లింగమూర్తి, క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని రూరల్, జనవరి 10: మైదుపల్లికి చెందిన మాజీ సర్పంచ్ వెల్పుల పోచం తండ్రి సడువలయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సడువలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఆకుల కిరణ్, ఎక్కటి ఆనంతరెడ్డి, పెండం రామస్వామి, రాజుగౌడ్, ఎగోలపు శంకర్‌గౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి వినతి

పాలకుర్తి, జనవరి10: పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూర్యరాంరెడ్డిపై అవిశ్వాస తీర్మానం కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. పుట్నూర్ ఎంపీటీసీ రమేశ్, బసంత్‌నగర్ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఎల్కలపల్లి ఎంపీటీసీ సతీశ్, పాలకుర్తి ఎంపీటీసీ దుర్గంకుమార్, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రియాంక ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. పంచాయతీరాజ్ చట్టం1994 ప్రకారం వెంటనే పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా, ఎన్నికల సంఘానికి లెక్కలు సమర్పించకపోవడండతో కుక్కలగూడూర్, రాణాపూర్ ఎంపీటీసీలను గతంలోనే అనర్హులుగా ప్రకటించారు. ప్రస్తుతం మండలంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీతో కలిసి తొమ్మిది మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీపీపై అవిశ్వాసాన్ని కోరుతూ ఐదుగురు ఎంపీటీసీలు సంతకాలు చేసి, పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

విద్యుత్ రక్షణ, భద్రతపై సమీక్ష

గోదావరిఖని, జనవరి 10: రామగుండం రీజియన్‌లో విద్యుత్ రక్షణ, నిర్వహణ, భద్రత చర్యలపై ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైడీజీఎంఎస్ అజయ్‌సింగ్ అధికారులకు, కార్మికులకు సూచనలిచ్చారు. లైటింగ్ నుంచి రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎర్తింగ్ ప్రాముఖ్యం, లోటో సిస్టం ఆవశ్యకత, విద్యుత్ ప్రమాదాల నివారణపై సూచనలిచ్చారు. ఆర్జీ–1,2,3 జీఎంలు చింతల శ్రీనివాస్, సూర్యనారాయణ, పిడ్జాడ్, శేషుకుమార్, సాంబయ్య, రామ్మోహన్, రామ్మూర్తి, సత్యనారాయణ, ఇంజినీర్లు పాల్గొన్నారు.

6 రోజులు మార్కెట్‌కు సెలవులు

పెద్దపల్లి, జనవరి10: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వ్యాపారుల విజ్ఞప్తి మేరకు ఈనెల 11 నుంచి 16 వరకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల17 నుంచి యథా విధిగా క్రయావిక్ర యాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

గైర్హాజరైన అధికారులకు నోటీసులివ్వాలి

రామగిరి, జనవరి 10: మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ దేవక్క ఎంపీడీవో రమేశ్‌కు సూచించారు. గైర్హాజరైన అధికారులపై ఎంపీడీవో చర్యలు తీసుకోకపోతే, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అరెల్లి దేవక్క అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు పలు సమస్యలను విన్నవించారు. మిషన్ భగీరథ పథకంపై ఏఈవో శృతి సభలో నివేదిక సమర్పించగా, పన్నూరు సర్పంచ్ అల్లం పద్మ గృహాలకు పైప్ లైన్ గురించి విన్నవించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సింగిల్ విండో చైర్మన్ భాస్కరరావు, వైస్ ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ప్రతిమ ఫౌండేషన్ చేయూత

రామగిరి, జనవరి 10: నిరుద్యోగులకు కరీంనగర్ ప్రతిమ దవాఖాన పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్ అన్నారు. రామగిరి, ముత్తారం మండలాల్లోని రత్నాపూర్, క ల్వచర్ల, బేగంపేట, నాగపెల్లి, మచ్చుపేట, లక్కారంలో ఫౌండేషన్ బృందం పర్యటించి పథకాల గురించి వివరించారు. ఉచిత టైలరింగ్, హౌస్ వైరింగ్, ఏసీ టెక్నిషియన్, సోలార్ ఇన్స్‌లర్, బిజినెస్ డెవలప్‌మెంట్ కోర్సులపై అవగాహన కల్పించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఆరోగ్య శ్రీ ఉచిత పథకం ద్వారా చికిత్స అందిస్తామన్నారు. అన్ని రకాల పరీక్షలు ఉచితంగా